ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (D.I.E.T) భీమునిపట్నం

# భీమిలి డైట్ సమాచార స్రవంతి

**Monthly Magazine**

సంపుటి 2 ఆగష్టు 2023 సంచిక 1




**District Institute of Education and Training**
**Bheemunipatnam, Visakhapatnam district.**

www.dietvsp.in

# *Principal's Message*



It is a great pleasure for the persons linked with D.I.E.T., Bheemunipatnam that the institute is coming with the first annual copy of the E- Magazine. It became a fact with the untiring efforts of the faculty and student teachers in both Pre-Service and In-Service teacher education in the district. The support rendered by the District Educational authorities, Authorities from SAMAGRA SIKSHA is commendable in utilizing the resources of DIET in all the endeavours of education in the district. as a central hub of Education in the district. Here with the works done in the month of July by DIET and in DIET are shared happily with you all because you are all our well-wishers. DIET, Bheemunipatnam has witnessed a remarkable change as the senior faculty Sri. L. Sudhakar has taken as Principal (FAC) in July 2023. DIET has congratulated Sri. Sk. Allauddin, the DIET faculty who got promoted as Head Master of Z.P.H. School, K. Venkatapuram of Kota uratla mandal and the former DIET faculty Sri. P. Ramana who got promoted as Head Master, Govt. High School, Bheemunipatnam.

The students of 2021-23 batch have completed successfully their Final Practical Lessons of their Semester-II. They are getting ready for writing their III semester final examinations in the first and second weeks of August. They are busy in completing their internship along with project works, action research work, conducting their Summative Assessment in their allotted subjects along with their optional subject. The 2022-24 batch have successfully completed their II spell of Teaching Practice and are getting ready for their semester end works like finalizing their records to be submitted. DIET has taken lead role in conducting the leadership training programme for the school heads of secondary schools in CEDAR school, Bheemunipatnam in residential mode in different spells under the leadership of the RJDSE madam Smt. M. Jyothi Kumari & the D.E.O. madam, Smt. L. Chandrakala, Sri. L. Sudhakar, Principal (FAC), DIET and Sri. A. Gowrishankar, the Dy.E.O. of Visakhapatnam has coordinated the School Leadership training programme organized for school heads by SALT. DIET has conducted the district level life skills training in the district to the selected teachers from the selected high schools in coordination with MAGIC BUS organization. Faculty from DIET has acted as KRPs in the 120- & 60-days Certificate course training programme in the Foundational Literacy & Numeracy (FLN) to be imparted to the Anganwadi teachers as well as teachers dealing classes 1 & 2 in the coming days. DIET faculty have visited the houses of the students those who have failed in SSC and made them rejoined in the schools in the first week of July. July is the month which witnessed three batches of DIET students as 2023-25 batch students have joined in DIET after their certificate verification. The 2023-25 batch students are provided 3-day induction training on D.El.Ed., course in the last week of July. The DIET faculty's capacity building is done by imparting training to all the faculty members in utilizing the Interactive Flat Pannels (IFP). The DIET faculty has visited the Primary as well as subject complexes in the district and offered their suggestions to the teachers in many areas. DIET has also observed the important days of the month as usual. Hope we will meet you in the next edition.

...... *L. Sudhakar*

## లోపలి పేజీలలో....


| | |
|---|---|
| ప్రిన్సిపాల్ సందేశం... | 1 |
| సంపాదకీయం... | 2 |
| మన పాఠశాలల్లో టోఫెల్ | 3 |
| ముగిసిన ఫైనల్ ప్రాక్టికల్స్ | 6 |
| డైట్ లో అల్లూరి జయంతి | 7 |
| డైట్ లో ప్రవేశాలు | 7 |
| జీవ ఇంధన దినోత్సవం | 8 |
| IFP ల వినియోగంపై శిక్షణ | 10 |
| FLN పై KRPల రాష్ట్ర స్థాయి శిక్షణ | 12 |
| లైఫ్ స్కిల్స్ పై DRG ల శిక్షణ | 14 |
| పద్యాలు, కవితలు | 16 |
| పాఠశాల నాయకత్వం పై శిక్షణ | 18 |
| సమానత్వం వైపు మన అడుగు | 19 |
| Celebrations of I 'Day | 23 |
| Unsung Heros of India | 24 |
| C.R. Rao - a Roll model | 25 |
| జిల్లాల విద్య వార్తలు.. | 26 |
| Moral Story | 27 |
| 4వ సెమిస్టర్ ఇంటర్న్ షిప్ | 28 |
| వార్తా పత్రికల్లో డైట్ | 29 |

# సంపాదకీయం

**Bheemili DIET Samachara Sravanthi Monthly News Letter**

**Editorial Board**

Chief Editor
Sri. Sri. L. Sudhakar,
Principal

Editor & Making
Sri. Ravi Gotteti,
Lecturer in ICT & Phil.

**Members**

Smt. J. Madhavi,
Lecturer
Smt. M. Mahalakshmi
Lecturer
Sri. S. Thrinadha Rao
Lecturer

Kum. P. Meghana,
Student Teacher
Mr. P. Vishnu Vardhan,
Student Teacher
Kum. Chandrika,
Student Teacher
Kum. B. Pavani,
Student Teacher
Mr. P. Ananda Rao,
Student Teacher


Photographers:
Mr. V. Satwik,
Student Teacher
Kum. M. Mahalakshmi
Student Teacher

భూ తాపం పెరిగిపోతుంది. పర్యావరణం పై అవగాహన కలిగి మసులుకోవాలని అనేక వేదికలపై హెచ్చరిస్తున్నా... పాఠశాలల్లో ఉపాధ్యాయులు అనేక తరాలుగా అవగాహన కల్పిస్తున్నా... రావలసిన ముప్పు రానే వచ్చింది. ఇంతవరకు 'గ్లోబల్ వార్మింగ్' అని అందరకు వార్నింగ్ ఇస్తున్నాం కానీ, ఇప్పుడు 'గ్లోబల్ బాయిలింగ్' మొదలైంది. ఇటీవల విడుదలైన ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం ప్రపంచ గరిష్ట ఉష్ణోగ్రత అత్యధికంగా పెరిగిందని, గత లక్ష ఇరవై వేల సంవత్సరాల లో ఇంత ఎక్కువగా వేడి ఎప్పుడూ పెరగలేదని పేర్కొంది. అధిక ఉష్ణోగ్రత కారణంగా ఉత్తరార్ధ గోళంలోని అంటార్కిటికా కూడా పెద్ద ఎత్తున మంచు కరిగిపోతుంది. అనేక శీతల దేశాలలో కూడా వడగాల్పులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇవన్నీ వింటుంటే రాబోయే తరాలకి మనం ఎటువంటి ప్రపంచాన్ని అందిస్తున్నామో అంచనా వేసుకోవచ్చు. అందుకే ఉపాధ్యాయులు ఇక ప్రతి క్షణం ప్రతి క్రియలో కూడా పర్యావరణ అంశాన్ని జోడించక తప్పదు.

ఇక ఆగస్టు నెలరంభంతోనే మొదటి ఫార్మేటివ్ అసెస్మెంట్ నిర్వహిస్తున్నాం. CBA పరీక్షతోపాటు టోఫెల్ టెస్ట్ కూడా నిర్వహిస్తున్నాం. ఈ విధానాలతో పాఠశాల విద్యాశాఖ ఉపాధ్యాయులపై ఉంచిన నమ్మకాన్ని సఫలపరచడం మన బాధ్యత. టోఫిల్ గురించి ఈ సంచికలో వ్యాసం రూపంలో అందించమయింది. ఫేస్-1 నాడు నేడు అమలైన అన్ని పాఠశాల లలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ మరియు స్మార్ట్ టీవీలు ఇన్స్టాల్ చేయబడి ఉన్నాయి. ఇక వాటిని వినియోగిస్తూ పాఠాలు బోధిస్తుంటే అందులో ఉండే కిక్కే వేరు. అందులో ఉపాధ్యాయులందరూ ఆనందించగలరని ఆశిస్తున్నాము. రానున్న రోజుల్లో వీటి వినియోగసమయం కూడా డాష్ బోర్డు కు అనుసంధానం చేస్తారు టీచర్ వారీగా వీటి వినియోగాన్ని కూడా లెక్కించడం జరుగు తుంది. లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రామ్ (LIP) 2020-24 విద్యా సంవత్సరంలో కూడా కొనసాగుతుందన్న విషయాన్ని అందరూ గుర్తించాలి. ఆగస్టు నెలలో బేస్ లైన్ నిర్వహించి గతి ఏడాది మాదిరిగానే టీచింగ్ పీరియడ్, ప్రాక్టీస్ పిరియడ్ నిర్వహిస్తూ విద్యార్థులు అభ్యసన సామర్ధ్యాలు పెరగడానికి కృషి చేయవలసిన అవసరం ఉంది. నూతన జాతీయ విద్యా విధానం మూడవ వార్షికోత్సవం సందర్భంగా జులై చివరిలో న్యూఢిల్లీలో జరిగిన 'అఖిల భారత శిక్ష సమాగం' లో మాతృభాష విశిష్టతను ప్రధాని నొక్కి చెప్పారు. ఫౌండేషన్ తరగతుల పిల్లలతో ఆయన కాసేపు సరదాగా గడిపారు. ఆంధ్ర ప్రదేశ్రాష్ట్రం నూతన జాతీయ విద్యా విధానం అమలులో ముందంజలో ఉంది. ఈ ప్రశంస రాష్ట్ర విద్యాశాఖ తో పాటు ఉపాధ్యాయులందరి కీ చెందుతుంది.

ఆగస్టు అనగానే దేశభక్తిని చిగురింప జేసే మాసంగా మన బాల్యం నుండి విద్యార్థులు పరిగణిస్తుంటారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అనేక కార్యక్రమాలు, ఆటల పోటీలు, మూడు రంగుల హరివిల్లుతో దేశభక్తిని ఇనుమడింపజేసే మాసంగా కొనియాడుతుంటాం. ఇదే స్ఫూర్తిని కొనసాగిద్దాం. దేశభక్తి అంటే పరస్పర గౌరవభావం, దేశ సంపద పరిరక్షణ, వ్యక్తిగత క్రమశిక్షణ, సహాయ గుణం అని భావి పౌరులు తెలుసుకొనేలా చేయడం ప్రస్తుత రోజుల్లో చాల అవసరం.

*.......రవి గొట్టేటి. ఎడిటర్.*








టోఫెల్ పరీక్ష గురించి గౌరవ ముఖ్యమంత్రి గారి సందేశాలలో అనేక సార్లు మనం ఈ మధ్య వింటున్నాం. మన రాష్ట్ర పాఠశాలల పిల్లలు ప్రపంచ స్థాయి పౌరులుగా ఎదగాలని, ప్రపంచ స్థాయి ఇంగ్లీష్ జ్ఞానం కలిగి ఉండేటట్లుగా తయారు చేయాలని ఉపాధ్యాయులను కోరుచున్నారు. విద్యశాఖ కుడా దానికి తగ్గట్టు అనేక ఏర్పాట్లు చేస్తున్నది. అందుచేత టోఫెల్ అంటే ఏమిటో మనం ఇపుడు తెలుసుకుందాం.




విద్య, ఉద్యోగ అవకాశాల కోసం ఇంగ్లీష్ దేశాల వైపు చూసే అభ్యర్థులకు అక్కడి యూనివర్సిటీలు, సంస్థలు కొన్ని ప్రాథమిక అర్హతలు తప్పనిసరి చేసాయి. అందులో ఇంగ్లీష్ భాషకు సంబంధించి పూర్తి నైపుణ్యాలను కలిగివుండటమనేది ప్రథమ నియమం. అందువలన సదురు అభ్యర్థులు తప్పనిసరిగా TOEFL, IELTS వంటి ఇంగ్లీష్ బాషా పరీక్షలలో అర్హత సాధించవల్సి ఉంటుంది.

టోఫెల్ ప్రధానంగా ఇంగ్లీష్ యూనివర్సిటీల్లో గ్రాడ్యుయేషన్ ప్రవేశాల కోసం దరఖాస్తు చేసే విద్యార్థులు యొక్క చదవటం, రాయటం మరియు మాట్లాడటం వంటి ఇంగ్లీష్ బాషా సామర్థ్యాలను అంచనా వేసేందుకు నిర్వహించబడుతుంది. పూర్తి ఆంగ్ల మాధ్యమంలో జరిగే అక్కడ అకాడమిక్ ప్రోగ్రామ్స్ లలో తమ ఇంగ్లీష్ బాషా నైపుణ్యాలతో ఇంగ్లీష్ యితర అభ్యర్థులు ఎంతవరకు రాణించగలరు అనేది స్పష్టం చేస్తుంది.

టోఫెల్ స్కోరు ను అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, కెనడా, ఇంగ్లాండ్ తో పాటుగా ఆసియా మరియు యూరప్ వంటి 190 దేశాల్లో దాదాపు 10 వేలకు పైగా యూనివర్సిటీలు మరియు విద్యసంస్థలు పరిగణలోకి తీసుకుంటాయి. ప్రధానంగా అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ యూనివర్సిటీలలో టోఫెల్ స్కోరుకు అధిక ప్రాధాన్యత ఉంటుంది ఈ పరీక్ష ఇంటర్నెట్ ఆధారితంగా ఉంటుంది. దేశంలో ఏటా 30-40 సార్లు ఈ పరీక్ష నిర్వహిస్తారు. విద్యార్థులకు అనుకూలమైన తేదీల్లో పరీక్ష రాసుకునే సౌలభ్యం ఉంటుంది.

ఇందులో ఇంగ్లీష్‌కు సంబంధించి అభ్యర్థి రీడింగ్, రైటింగ్, లిజనింగ్, స్పీకింగ్ నైపుణ్యాలను పరీక్షిస్తారు. నాలుగున్నర గంటల సమయంలో పరీక్ష పూర్తిచేయాలి. ఈ పరీక్షను ఎన్నిసార్లైనా రాసుకునే సౌలభ్యం ఉంది. TOEFL IBT పరీక్ష అకడమిక్ ఇంగ్లీషును ఉపయోగించగల మరియు అర్థం చేసుకునే సామర్థ్యాన్ని కొలుస్తుంది. ఈ ధృవీకరణ 160 దేశాలలో మీరు 12,000 కంటే ఎక్కువ సంస్థలలో చేరడానికి వీలు కల్పిస్తుంది: అనేక ఆంగ్లం మాట్లాడే ప్రోగ్రామ్‌లలో ఒకదానిలో చేరవచ్చు. ఇది ప్రపంచం అంతటా ఆమోదించిన ఒక ప్రామాణిక పరీక్ష. ప్రపంచవ్యాప్తంగా 35 మిలియన్లకు పైగా ప్రజలు TOEFL IBT పరీక్షలో ఉత్తీర్ణత సాధించి వారి ఆంగ్ల భాషా నైపుణ్యాన్ని పెంపొందించుకుంటున్నారు. ఈ పరీక్ష ఇంటర్మీడియట్ నుండి అధునాతన స్థాయిల వరకు అకడమిక్ సందర్భంలో వ్రాసిన మరియు మౌఖిక, గ్రహణశక్తి, మరియు వ్యక్తీకరణ నైపుణ్యాలను అంచనా వేస్తుంది. TOEFL IBT ఇప్పుడు పరీక్షా కేంద్రాలలో మరియు హోమ్ ఎడిషన్ ద్వారా అందించబడుతుంది. దీని అర్థం విద్యార్థులు ఇప్పుడు TOEFL IBTని రెండు అనుకూలమైన మార్గాల్లో పరిక్షలు రాయవచ్చును:



టోఫెల్ పరీక్షల యొక్క ప్రధాన అంశాలు తెలుసుకునేముందు, TOEFL పరీక్ష యొక్క ముఖ్య ముఖ్యాంశాలు ఏమిటో అర్థం చేసుకుందాం.

| | |
|---|---|
| TOEFL | Test of English as a Foreign Language |
| Sections | 4 (Reading, Listening, Speaking & Writing) |
| Types of TOEFL Exam | Main Types: (Paper-based (PBT), Internet-Based (IBT)<br>Other types: Institutional Testing Program (ITP) & TOEFL Junior Test |
| Score Validity | 2 years |
| Conducted By | ETS (Educational Testing Service) |

మొదటి విధానం లో సాధారణ పరీక్ష పద్ధతిలోజరుగుతుంది. ఇందులో మొత్తం 2 గంటల 25 నిమిషాల వ్యవధిని కలిగి ఉంటుంది, ఇది మూడు విభాగాలను కలిగి ఉంటుంది.

| Section | Duration | Number of Questions | Question Types |
|---|---|---|---|
| Reading | 35 minutes | 20 MCQs | 2 Reading Comprehension Passages with 10 questions each |
| Listening | 36 minutes | 28 MCQs | 2 Conversations with 3 lectures and a total of 28 questions |
| Writing | 29 minutes | 2 Constructed Responses | 1 Integrated Task & 1 Independent Task |

రెండవది ఇంటర్నెట్ ఆధారంగా జరుగుతుంది .

ఇంటర్నెట్ ఆధారిత TOEFL నాలుగు విభాగాలను కలిగి ఉంటుంది, అవి చదవడం, వినడం, మాట్లాడటం మరియు వ్రాయడం మరియు 26 జూలై 2023 నుండి అమలులోకి వచ్చిన కొత్త మార్గదర్శకాల ప్రకారం మొత్తం [2 గంటల వ్యవధిని కలిగి ఉంటుంది.

| Sections | Task | Number of Questions | Duration | Score |
|---|---|---|---|---|
| Reading | 2 Reading Passages | 20 Questions | 35 minutes | 0-30 |
| Writing | 2 Writing Tasks | 2 Questions | 29 minutes | 0-30 |
| Speaking | 4 Tasks | 4 Tasks | 16 minutes | 0-30 |
| Listening | Lectures & Conversations | 28 Questions | 36 minutes | 0-30 |

***ఐదు రకాల టోఫెల్ పరీక్షలు***

***టోఫెల్ ఐబీటీ టెస్ట్:*** ఇది పూర్తిస్థాయి అకడమిక్ ఇంగ్లీష్ కమ్యూనికేషన్ యొక్క ప్రీమియర్ పరీక్ష. ఇది చదవడం, వినడం, మాట్లాడటం మరియు రాయడం అనే నాలుగు అకడమిక్ ఇంగ్లీషు నైపుణ్యాలను అంచనా వేస్తుంది. విదేశీ విశ్వ విద్యాలయాల్లో అడ్మిషన్ కోసం ప్రయత్నించే వారు ఈ పరీక్షలలో ఉత్తీర్ణత పొందాల్సి ఉంటుంది.

***టోఫెల్ ఎస్సెన్షియల్స్:*** ఇది పరిమితస్థాయి అకడమిక్ ఇంగ్లీష్ కమ్యూనికేషన్ పరీక్ష. ఇది ప్రాథమిక స్థాయిలో చదవడం, వినడం, మాట్లాడటం మరియు రాయడం అనే నాలుగు అకడమిక్ ఇంగ్లీషు నైపుణ్యాలను అంచనా వేస్తుంది. దీనిని కూడా దాదాపు విదేశీ విశ్వ విద్యాలయాలు ఆమోదిస్తాయి.

***టోఫెల్ ప్రైమరీ:*** ఇది 8+ వయస్సు గల విద్యార్థుల కోసం రూపొందించబడింది. దీనిని విద్యార్థుల ఆంగ్ల కమ్యూనికేషన్ నైపుణ్యాలను కొలవడానికి, విద్యార్థుల ఆంగ్ల బాష పురోగతిని పర్యవేక్షించడానికి నిర్వహిస్తారు.

***టోఫెల్ జూనియర్:*** ఈ పరీక్షను 11 నుండి 15 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు ఆంగ్ల భాషా ప్రావీణ్యం కొలిసేందుకు నిర్వహిస్తారు. అలానే విద్యార్థుల ఆంగ్ల బాష పురోగతిని పర్యవేక్షించడానికి ఉపయోగపడుతుంది.

***టోఫెల్ ఐటీపీ:*** ఇది 18+ వయస్సు గల విద్యార్థుల కోసం రూపొందించబడింది. ఇది అకడమిక్ మరియు సోషల్ కంటెంట్ని ఉపయోగించి స్థానికేతర ఇంగ్లీష్ మాట్లాడే విద్యార్థుల ఆంగ్ల కమ్యూనికేషన్ నైపుణ్యాలను కొలవడానికి, విద్యార్థుల ఆంగ్ల బాష పురోగతిని పర్యవేక్షించడానికి నిర్వహిస్తారు.

***టోఫెల్ పరీక్ష ఎవరికి ఉపయోగం:***

ఉన్నత విద్య కోసం విదేశాలు వెళ్లే విద్యా ర్థులకు ఇంగ్లీష్ లాంగ్వేజ్ లెర్నింగ్ ప్రోగ్రాం లలో అడ్మి షన్ కోసం దరఖాస్తు చేసేవారికి స్కా లర్షిప్ మరియు బాషా క్వా లిఫై సర్టిఫికెట్లు పొం దాలనుకునే వారికి ఇంగ్లీష్ బాషా నైపుణ్య లను పరీక్షిం చుకునేవారికి విద్య మరియు ఉద్యోగ వీసాల కోసం దరఖాస్తు చేసే అభ్యర్థులకు ఉపయోగపడుతుంది.

***పరీక్ష విధానం:***

**రీడింగ్ సెక్షన్:** ఇందులో 3 లేదా 4 ప్యాసేజీలు ఉంటా యి. దీనికి సంబంధించి ఒక్కో ప్యాసేజీకి 12 నుంచి 14 ప్రశ్నలు ఉంటాయి. అభ్యర్థులు వీటికి 60 నుంచి 80 నిమిషాల్లో సమాధానాలు రాయాలి.

**లిజనింగ్ సెక్షన్:** ఈ సెక్షన్లో అభ్యర్థులకు కొన్ని లెక్చర్స్ను వినిపిస్తారు. అభ్యర్థులు లెక్చర్కు సంబంధించి నోట్స్ రాసుకోవాలి.

లెక్చర్‌కు సంబంధించి అడిగే ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. వీటిని 60 నుంచి 90 నిమిషాల్లో పూర్తిచేయాలి.

**స్పీకింగ్ సెక్షన్:** ఇందులో రెండు విభాగాలు ఉంటాయి. ఇండిపెండెంట్ స్పీకింగ్ టాస్క్స్ సెక్షన్‌లో అభ్యర్థులను అడిగే ప్రశ్నలకు, వారి ఆలోచనలు, అభిప్రాయాలు, అనుభవాల ఆధారంగా సమాధానాలు ఇవ్వాలి. ఇక ఇంటిగ్రేటెడ్ స్పీకింగ్ టాస్క్స్ సెక్షన్‌లో ఇంగ్లిష్ భాషా నైపుణ్యాలను ఉపయోగిస్తూ సమాధానాలు తెలపాలి.

**రైటింగ్ సెక్షన్:** ఒక టాపిక్ ఇచ్చి, దానికి సంబంధించిన అంశంపై రాయమని అడుగుతారు. అభ్యర్థి రాసిన సమాధానాల ఆధారంగా 0-5 స్కేల్‌తో అసెస్ చేస్తారు.

టోఫెల్ దరఖాస్తు ప్రక్రియ: టోఫెల్ పరీక్ష ఎడ్యు కేషనల్ టెస్టింగ్ సర్వీ సెస్ (ETS) ఆర్గనైజెషన్ ఆధ్వ ర్యంలో నిర్వహించబడుతుంది. ప్రపంచ వ్యాప్తం గా యేటా 30 లక్షల మంది హాజరయ్యే ఈ బాష ప్రావీణ్య పరీక్ష.

ప్రపం చ వ్యా ప్తం గా 165 దేశాల్లో 4500 కి పైగా పరీక్ష కేంద్రాలలో ఏడాది పొడుగునా (50 సార్లు) నిర్వ హిం చబడుతుం ది. టోఫెల్ పరీక్షకు రాసేం దుకు ఎటువం టి గరిష్ట పరిమితి లేదు. రెం డు పరీక్షల మధ్య 3 రోజుల వ్య వధిలో ఏడాదిలో ఎన్ని మార్లు అయినా హాజరవ్వొ చ్చు . టోఫెల్ అర్హ్హత స్కోర్ 2 ఏళ్ళు చెల్లుబాటు అవుతుంది. టోఫెల్ కు దరఖాస్తు చేసేముం దు కొన్ని అంశాలు దృష్టిలో పెట్టుకొవాలి. మొదటిది అభ్య ర్థుల వయస్సు 15 ఏళ్ళు నిం డి ఉండాలి. రెండవది భారత ప్రభుత్వం చే జారీచేయబడిన పాసుపోర్టు కలిగివుం డాలి. భారత విద్యా ర్థులకు ప్రభుత్వం చే జారీచేయబడే పాసుపోర్టును టోఫెల్ ప్రాథమిక ఐడీ గా నిర్ణహించింది. ఇది తప్ప మిమ్మల్ని గుర్తిం చేందుకు ఇంకెటువంటి ఐడీ చెల్లిబాటుకాదు.




పరీక్ష సమయంలో మీ ప్రాథమిక ఐడీ లో ఉన్న అంశాలు టోఫెల్ కు దరఖాస్తు చేసిన వివరాలతో సరిపోలితేనే పరీక్షకు అనుమతిస్తారు.

టోఫెల్ కు దరఖాస్తు చేసేముందు www.ets.org/toefl వెబ్‌సైట్ ద్వారా టోఫెల్ అకౌంట్ సృష్టించుకోవాలి. ఒక వేళా మీకు ఇంతక ముందు టోఫెల్ అకౌంట్ ఉంటె యూజర్ నేమ్ మరియు పాస్‌వర్డ్ తో లాగిన్ అవ్వొచ్చు . రెండవ దశలో అందుబాటులో ఉండే పరీక్ష కేంద్రాలను ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. మూడవ దశలో సదురు పరీక్ష కేంద్రం లో సమయానుసారం పరీక్ష తేదీని రిజిస్టర్ చేసుకోవాలి.చివరిగా సంబంధిత దరఖాస్తు రుసుము చెల్లించి రిజిస్ట్రేషన్ పూర్తిచేయండి. టోఫెల్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆన్‌లైన్ కాకుండా మొబైల్ మరియు మెయిల్ ద్వారా చూసుకునే అవకాశం

ఉంది. మొబైల్ ద్వారా దరఖాస్తు చేసేవారికోసం గూగుల్ ప్లేస్టోర్లో టోఫెల్ యాప్ అందుబాటులో ఉంది.

టోఫెల్ పరీక్షకు వారం లో ఏడు రోజులు దరఖాస్తు చేసుకోవచ్చు . దరఖాస్తు ప్రక్రియ పరీక్ష తేదికి 7 రోజులు ముందు వరకు అందుబాటులో ఉంటుంది. 40 డాల్లర్ల అపరాధ రుసుముతో పరీక్షకు 4 రోజుల ముం దు వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉం ది. భారతీయ అభ్య ర్థుల టోఫెల్ దరఖాస్తు రుసుము 180 అమెరికన్ డాలర్లు (అంతర్జాతీయ డాలర్ మారకం ఆధారంగా) (సుమారు 1300 రూపాయలు).

*టోఫెల్ స్కోరిం గ్ విధానం:*

టోఫెల్ స్కో రిం గ్ విధానం వం ద శాతం నిష్ప క్షపాతం గా ఉం టుం ది. మీరు పరీక్ష ఎక్క డ రాసారు, మీకు స్కో రు ఎవరు ఇచ్చా రు అనేదాన్ని పక్క న పెడితే టోఫెల్ పరీక్ష కేవలం మీ ఇంగ్లీష్ బాషా సామార్ధ్యా న్ని మాత్రమే అం చనా వేస్తుం ది. ETS గుర్తిం పు కలిగిన బహుళ టెస్ట్ ఆపరేటర్ల ద్వా రా టోఫెల్ పరీక్ష కేం ద్రం ఆధారం గా స్కో రు చేయబడుతుం ది.

టోఫెల్ స్కో రిం గ్ పరిధి ప్రతి సెక్షనకు 0 నుండి 30 వరకు ఉం టుంది. టోఫెల్ పరీక్ష మొత్తం స్కో రు పరిధి 0 నుండి 120 ఉం టుంది. అభ్యర్థి యెంత స్కోరు సాధిస్తే అర్హ్హత సాధించినట్లు అనేది మీరు దరఖాస్తు చేసుకునేయూనివర్సి టీలు, సంస్థల మీద ఆధారపడి ఉంటుంది.

టోఫెల్ పరీక్ష ఏడాదిలో దాదాపు 50 సార్లు జరపబడుతుంది. అభ్య ర్థులు లేదాయూనివర్సి టీల కోరుకునే మెరుగైన స్కో రు కోసం , మూడు రోజుల వ్య వధితో ఏడాదిలో అనేకసార్లు టోఫెల్ పరీక్షకు హాజరయ్యేందుకు అనుమతి ఉంది. టోఫెల్ స్కోరు కాలవ్య వధి అర్హ్హత సాధించిన తేదీ నుండి 2 ఏళ్ళ వరకు చెల్లుబాటు అవుతుంది. టోఫెల్ పరీక్ష పూర్తియైన 6 రోజుల్లో మీస్కో రు ఆన్‌లైన్ లో అందు బాటులో ఉంటుంది. మీ టోఫెల్ అకౌంట్ ద్వారా లాగిన్ అయ్యి మీ స్కోరు ఎప్పుడైనా సులభంగా చూసుకోవచ్చు .

అందుబాటులో ఉన్న మీ స్కోరు కార్డును పీడీఎఫ్ ఫార్మె ట్లో ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మీరు దరఖాస్తు చేసుకున్న 4

యూనివర్సిటీలకు వాటి ప్రవేశ పరీక్ష ముందు రోజు మీ టోఫెల్ స్కోరును అందజేస్తారు.

*టోఫెల్ పరీక్ష ప్రణాళిక:*

విదేశాల్లో ఉన్నత విద్య కోసం ప్లాన్ చేసుకునే విద్యార్థులు వాటికి సంబంధించిన అన్ని కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేసుకుంటూ వెళ్ళాలి. మొదటిగా మీరు ఏ దేశం లో ఉన్నత విద్య కోసం ప్రణాళిక చేసున్నా రో.. ఆ దేశానికి సంబంధించిన విద్యార్థి వీసాకు దరఖాస్తు చేసుకోవాలి. విద్యార్థి వీసా జారీ ప్రక్రియలో అన్ని దేశాలు మొదట అభ్యర్థిలోని ఇంగ్లీష్ ప్రావీణ్యతకు ప్రాధాన్యం ఇస్తాయి. కావున వీసాకు దరఖాస్తు చేసేముందు విద్యార్థులు ఏదైనా ఒక ఇంగ్లీష్ బాష ప్రావీణ్యత పరీక్ష అర్హత సాధించి ఉండాలి. దానికంటే ముందు మీరు దరఖాస్తు చేసే ఇనిస్టిట్యూట్ల లో ఏ ఇంగ్లీష్ అర్హత పరీక్ష చెల్లిబాటు అవుతుందో తెల్సుకోవాల్సి ఉంటుంది. అంటే మీ ప్రణాళిక 6 నెలల ముందు నుండే ప్రారంభించ వలసి ఉంటుంది.


ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చే నడపబడుతున్న స్కూల్స్ లోని మన విద్యార్థులకు టోఫెల్ ట్రైనింగ్ ఇప్పించడం కోసం మన రాష్ట్ర ప్రభుత్వం అమెరికా బెస్ట్ Educational Testing Service (ETS) వారితో ఎంఓయూ చేసుకుంది. ఈ. టి. ఎస్. అంటే ఎడ్యుకేషనల్ టెస్టింగ్ సర్వీస్. ఈ విధంగా మనకు ETS తో పనిచేసే ఈ అరుదైన అవకాశం దక్కింది. టోఫెల్ అనేది విద్యార్థులున్న రీడింగ్ అండ్ లిస్నింగ్ రెండు ముఖ్యమైన ప్రాధాన్యతలను మేజర్ చేసింది. ఈ రెండు ప్రావీణ్యతను పెంచడానికి దోషం ఉద్దేశించబడింది. అలాగే ఈ టోఫెల్ అనేది ఇంగ్లీష్ లో మంచి కమ్యూనికేషన్ స్కిల్స్. ఇంగ్లీష్ లో మన చిన్నారులు ప్రారంభ దశలోనే ఈ కమ్యూనికేషన్ స్కిల్స్ ని నేర్పించడం కోసం డిజైన్ చేయబడింది. ఈ టోఫెల్ మన పాఠశాలల్లో ముఖ్యంగా 3,4,5 తరగతులకు చెందిన పిల్లలను ప్రైమరీ, అలాగే 6,7,8,9 క్లాస్ చదువుతున్న మన విద్యార్థులను జూనియర్ లెవెల్ గా పరిగణిస్తారు. ఈ రెండు లెవెల్స్ లో కుడా ఆబ్జెక్టివ్ టెస్ట్ లు నిర్వహిస్తారు. అంటే ఒక్కో ప్రశ్నకు మూడు ఆప్షన్స్ ఉంటాయి, వాటిలో ఏదో ఒక ఆప్షన్ ని మన విద్యార్థులు బ్రాకెట్లో పొందుపరచాల్సి ఉంటుంది. ముఖ్యంగా రీడింగ్ షీట్స్ తీసుకుంటే పిల్లలకి బాగా ఇష్టమయ్యే కార్టూన్ లాంటి బొమ్మలు వాటికీ సంబంధించిన మాటలుంటాయి, వాటిని పిల్లలచే చదివించాలి. అయితే వాటి కచ్చితమైన ఉచ్చారణ తప్పనిసరి. ఈ విషయంలో ఉపాధ్యాయులకు ఉచ్చారణలో అనుమానాలు ఉంటే గూగుల్ లో టైపు చేసి సౌండ్ తెలుసుకోవచ్చు. ఎస్సీఈఆర్టి మనకు ఆడియో వీడియో క్లిప్స్ ను సరఫరా చేస్తుంది. వాటిని ప్లే చేస్తూ స్టూడెంట్స్ కి ఉచ్చారణలో గల తేడాలు వివరించి చెప్పాలి. ఈ రకమైన రీడింగ్, లిజనింగ్ లలో విద్యార్థులకు తగు తర్ఫీదు నపుడు స్కూల్ లెవెల్ స్టేట్ టెస్ట్స్ లో విజయాలు సాధిస్తారు.

# ముగిసిన ఫైనల్ ప్రాక్టికల్ పరీక్షలు



డి.ఈఎల్.ఈ.డి. (2021-23) ప్రథమ సంవత్సరాంత టీచింగ్ ప్రాక్టీస్ ప్రాక్టికల్ పరీక్షలు జూలై 13, 14 తేదీలలో జరిగాయి. భీమునిపట్నం డైట్ నందు మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న 2021-23 బ్యాచ్ నుండి 78 మంది చాత్రోపాధ్యాయులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. భీమునిపట్నం పరిసరాల లో గల దిబ్బడపాలెం, మూడో వార్డు చిన ఉప్పాడ మండల పరిషత్ పాఠశాలలతో పాటు సెయింట్ ఆన్స్ పాఠశాల, మూడో వార్డు మున్సిపల్, నెహ్రూ మున్సిపల్ పాఠశాలలలో ఈ ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించడమైనది. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు బాహ్య పరిశీలకులు గాను, డైట్ అధ్యాపకులు మరియు డైట్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు అంతర పరీక్షకులుగా వ్యవహరించారు.





# డైట్ లో అల్లూరి సీతారామరాజు జయంతి

అల్లూరి పేరు వినగానే గుర్తొచ్చే మాటలు "ఒక్క సీతారామరాజు చనిపోతే లక్షలాది సీతారామరాజులు ఉద్భవిస్తారు.. సీతారామరాజు ఒక వ్యక్తి కాదు, సమూహ శక్తి.. సంగ్రామ భేరి.. స్వాతంత్ర్య నినాదం.. స్వేచ్ఛా మారుతం "
అప్పట్లో అల్లూరి పోరాటానికి అండగా నిలిచిన అనేక గ్రామాల జనాన్ని అభివృద్ధికి దూరంగా పెట్టింది చుట్టుపక్కల నేటి మైదాన సమాజం.. వారు జీవించే ఆ కొండల్లో వనరుల కోసం మాత్రం తెగబడుతుందన్నదీ అదే సమాజం అన్న విషయం లోతు నిజం .. చేదు వాస్తవం !



భీమిలి డైట్ నందు జూలై 4 న మన్యం సింహం, అల్లూరి సీతారామరాజు 126 వ జయంతి ని కొనియాడడం జరిగింది. మొదటిగా డైట్ అధ్యాపకులు, ఛాత్రోపాధ్యాయులు అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డైట్ ప్రిన్సిపాల్ శ్రీ ఎల్. సుధాకర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య చరిత్రలో ఆయన ఒక మహోజ్వల శక్తి అని, ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం అని, సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు మన్యం వీరుడు అల్లూరి అని ఆయన సాహసాన్ని కొనియాడారు. అధ్యాపకుడు సారిపల్లి త్రినాధరావు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు ఈ మన్యం వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు అని, మన్యం ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన ఈ విప్లవ జ్యోతి రెండేళ్ల పాటు బ్రిటిషర్లకు కంటిమీద కునుకులేకుండా చేసిన సీతారామరాజు తనను నమ్ముకున్న ప్రజల కోసం ప్రాణత్యాగం చేశారని అన్నారు. ఆయన గిజనులైన ఏ ప్రజలకోసం పోరాటం చేసారో ఆ ప్రజలు నేటికి ఇంకను అభివృద్ధికి దూరంగా ఉన్నారని, ఆయన ఆశయాలు ఫలించడానికి కృషి చేయాలన్నారు. *

## జిల్లా విద్య శిక్షణ సంస్థ (డైట్ కళాశాల) లో ప్రవేశాలు

భీమునిపట్నం జిల్లా విద్యా శిక్షణ సంస్థ లో మొదటి సంవత్సరం డి. ఈ. ఎల్. ఈ. డి. కోర్సు లో ప్రవేశాలు కోసం కౌన్సిలింగ్ జూలై 17 నుండి 20 వరకు జరిగింది. జూలై మొదటి వారంలో డీసెట్ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన వారు ఎంచుకున్న ఆప్షన్స్ ప్రకారం భీమునిపట్నం డైట్ నకు 90 మంది విద్యార్థులు కేటాయించడం అయినది. జూలై 17 న జరిగిన కౌన్సిలింగ్ నకు 20 మంది హాజరు కాగా ఐదుగురు ప్రవేశాన్ని పొందారు.



18, 19 తేదీలలో 25 మంది ప్రవేశం పొందారు. ప్రవేశాల కౌన్సిలింగ్ పూర్తయ్యే నాటికి 54 మంది విద్యార్థులు విద్యార్థులు డైట్లో ప్రవేశం పొందారు. వీరికి జూలై 25 వ తేదీ నుండి మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ తరగతులు ప్రారంభమయ్యాయి. మిగిలిన సీట్ల కొరకు రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ తరపున డీసెట్ కన్వీనర్ మరొక పర్యాయము ప్రవేశాల ప్రకటన చేస్తారు.


ఇది ఇలా ఉండగా నూతనంగా డైట్ లో చేరిన ఛాత్రోపాధ్యాయులకు జూలై 25 న మొదటి అభ్యాసన రోజు మొదలైంది. జూలై 28, 30 తేదిలలో వీరికి డైట్ కోర్సు, కళాశాల నిబంధనలు, విద్యాశాఖ పని తీరు, అమలుజరుగుతున్న వివిధ పథకాలు వివరాలు, విద్యలో సాంకేతికత మొదలగు అంశాలు పై అవగాహన కలిగించే 'ఇండక్షన్ శిక్షణ కార్యక్రమం' నిర్వహించడమైనది.*



# ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం



## ఆగస్టు 10







సంప్రదాయ శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా సంప్రదాయేతర ఇంధన వనరుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం ఆగస్టు 10 న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ జీవ ఇంధన దినోత్సవాన్ని జరుపుకుంటారు. భూగ్రహం యొక్క స్థిరమైన అభివృద్ధి కోసం సంప్రదాయేతర ఇంధన వనరులను ఉపయోగించడాన్ని ఈ రోజున ప్రోత్సహిస్తారు. సాంప్రదాయిక శక్తి వనరులపై జీవ ఇంధనాల వినియోగాన్ని బలవంతంగా అమలు చేయడానికి అనేక కారణాలు ఉన్నాయి.

జీవ ఇంధనాలు పర్యావరణ అనుకూల ఇంధనాలు, ఇది కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో ఉపయోగకరంగా ఉంటుంది. అవి స్థిరమైన అభివృద్ధికై పునరుత్పాదక బయోమాస్ వనరుల ద్వారా సృష్టించబడ్డాయి. 21 వ శతాబ్దపు ప్రపంచంలోని శక్తి అవసరాలను తీర్చడంలో జీవ ఇంధనాలు సహాయపడతాయి, ఈ ప్రక్రియలో పర్యావరణానికి నష్టం జరగకుండా సహాయపడతాయి....

సాంప్రదాయిక శక్తి అనేది సహజ వాయువు, చమురు, బొగ్గు, అణుశక్తి, థర్మల్ పవర్ మొదలైన పరిమిత వనరుల నుండి వస్తుంది. ఈ వనరులు పరిమితమైనవి మరియు వాటి అధికంగా వినియోగించడం ఇప్పటికే మన వాతావరణంపై ఒత్తిడి తీసుకురావడం ప్రారంభించింది. మరోవైపు జీవ ఇంధనం అనేది పునరుత్పాదక ఫీడ్‌స్టాక్ నుండి ఉత్పత్తి చేయబడిన నాన్-ఎగ్జాస్టిబుల్ వనరు. జీవ ఇంధనం మొక్కల నుండి లేదా వ్యవసాయ, గృహ లేదా పారిశ్రామిక జీవ వ్యర్థాల నుండి ఉత్పత్తి చేయబడుతుంది. అందుచేత నిరవధిక కాలం పాటు కొనసాగించబడుతుంది. ఇథనాల్ మరియు బయోడీజిల్ ప్రస్తుతం వాడుకలో ఉన్న రెండు అత్యంత సాధారణ జీవ ఇంధనాలు. ఈ రెండు జీవ ఇంధనాలు మొదటి తరం జీవ ఇంధన సాంకేతికతను సూచిస్తాయి.

సాంప్రదాయిక ఇంధన వనరులకు జీవ ఇంధనం ఖర్చుతో కూడుకున్న మరియు పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయం. జీవ ఇంధనాలను రవాణా మరియు వేడి మరియు విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగించవచ్చు. ప్రస్తుతం రవాణాలో జీవ ఇంధనం యొక్క ప్రధాన అనువర్తనం మరియు ప్రపంచంలోని మొత్తం రవాణాలో 3% దానిపై ఆధారపడి ఉంది.

International Energy Agency
Secure Sustainable Together

అంతర్జాతీయ ఇంధన సంస్థ (IEA) పెట్రోలియంపై ఆధార పడటాన్ని తగ్గించడానికి 2050 నాటికి ప్రపంచ రవాణా ఇంధన డిమాండ్లలో 25% జీవ ఇంధనం ద్వారా తీర్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. IEA అనేది పారిస్‌లో ఉన్న ఒక అంతర్ ప్రభుత్వ సంస్థ, ఇది మొత్తం ప్రపంచ ఇంధన రంగాలను నిర్వహిస్తుంది.

ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం యొక్క ప్రాముఖ్యత

సాంప్రదాయిక వనరులు చాలా వేగంగా క్షీణిస్తున్నందున వాటిపై మన ఆధారపడటాన్ని తక్షణమే తగ్గించాల్సిన అవసరం ఉంది. అలా కాకుండా, సంప్రదాయ వనరులు కూడా చాలా కాలుష్యం కలిగించడం ద్వారా భూమి వాతావరణం పై అధిక వ్యతిరేక ప్రభావాన్ని కలిగిస్తున్నాయి. మరోవైపు జీవ ఇంధనాలు అయితే వాతావరణ క్షీణతకు దూరంగా ఉంటాయి మరియు బయోమాస్ నుండి వచ్చినందున ఇది అనంతమైన శక్తి వనరుగా పరిగణించబడుతుంది.

జీవ ఇంధనం పర్యావరణానికి అనుకూలమైనది, ఎందుకంటే ఇది 86% వరకు తక్కువ గ్రీన్‌హౌస్ వాయువులను, 47% తక్కువ రేణువులను ఉత్పత్తి చేయడమే కాకుండా పొగమంచును తగ్గిస్తుంది. ఇప్పుడు, సాంప్రదాయిక వనరులకు ప్రత్యామ్నాయంగా జీవ ఇంధనాల అనువర్తనాన్ని ప్రోత్సహించడానికి, ప్రతి సంవత్సరం ప్రపంచ జీవ ఇంధన దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ దినోత్సవం 'సర్ రుడాల్ఫ్ డీజిల్' శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా ఉపయోగించే కూరగాయల నూనెను ఉత్పత్తి చేయడంలో

అతని విజయవంతమైన మొదటి ప్రయోగాన్ని గుర్తుచేస్తుంది .

ప్రపంచ జీవ ఇంధన దినోత్సవ పరిశీలన చరిత్ర

సాంప్రదాయిక శక్తికి ప్రత్యామ్నాయంగా జీవ ఇంధనం యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రిత్వ శాఖ 2015 లో ప్రపంచ జీవ ఇంధన దినోత్సవాన్ని పాటించింది. ఆగస్టు 10 వ తేదీని వేడుకల దినంగా ఎంచుకుంది మరియు మొదటి ప్రపంచ జీవ ఇంధన దినోత్సవాన్ని ఆగస్టు 10, 2015 న నిర్వహించడం జరిగింది. ఆగస్ట్ 9, 1983 న, సర్ రుడాల్ఫ్ డీజిల్ వేరుశెనగ నూనెతో మెకానికల్ ఇంజిన్‌ను విజయవంతంగా నిర్వహించాడు మరియు తరువాతి శతాబ్దంలో శిలాజ ఇంధనాల స్థానంలో కూరగాయల నూనె వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. ఈ రోజు జీవ ఇంధనం యొక్క మొదటి విజయవంతమైన ఉత్పత్తిని సూచిస్తుంది మరియు మరుసటి రోజు, అంటే ఆగస్టు 10వ తేదీని ప్రపంచ జీవ ఇంధన దినోత్సవ వేడుకగా ఎంచుకున్నారు.



*ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం 2023 వేడుక*

శక్తి యొక్క ప్రాథమిక వనరుగా జీవ ఇంధనం యొక్క ప్రాముఖ్యత మరియు భవిష్యత్తు గురించి చర్చించడానికి వీడియో కాన్ఫరెన్స్‌లు మరియు సెమినార్‌లు నిర్వహించబడతాయి. ఈ రోజు జీవ ఇంధనం యొక్క విలువను నేర్చుకోవడం మరియు దానిని ఉత్పత్తి చేయడానికి మరియు కొనసాగించడానికి మరింత సమర్థవంతమైన మరియు పర్యావరణ అనుకూలమైన మార్గాన్ని కనుగొనడానికి కలిసి రావడం జరుగుతుంది.

భారత దేశంలో ప్రస్తుతం వినియోగిస్తున్న జీవ ఇంధనాలు:




*బయోఇథనాల్ :* చెరకు, చక్కెర దుంపలు, తీపి జొన్నలు మొదలైన చక్కెర కలిగిన పదార్థాల వంటి బయోమాస్ నుండి ఉత్పత్తి చేయబడిన ఇథనాల్, మొక్కజొన్న, సరుగుడు, కుళ్ళిన బంగాళదుంపలు, ఆల్గే మొదలైన పదార్థాలను కలిగి ఉన్న స్టార్చ్, మరియు, బగాస్, కలప వ్యర్థాలు, వ్యవసాయ మరియు అటవీ అవశేషాలు లేదా పారిశ్రామిక వ్యర్థాల వంటి ఇతర పునరుత్పాదక వనరులు వంటి సెల్యులోసిక్ పదార్థాలు నుండి బయో ఇథనాల్ ను ఉత్పత్తి చేస్తున్నారు.

*బయోడీజిల్ :* తినదగిన కూరగాయల నూనెలు, యాసిడ్ నూనె, ఉపయోగించిన వంట నూనె లేదా జంతువుల కొవ్వు మరియు బయో-ఆయిల్ నుండి ఉత్పత్తి చేయబడిన కొవ్వు ఆమ్లాల మిథైల్ లేదా ఇథైల్ ఈస్టర్ ల నుండి బయో డీజిల్ తయారీ జరుగుతుంది.

అధునాతన జీవ ఇంధనాలు: ఇంధనాలు లిగ్నోసెల్యులోసిక్ ఫీడ్‌స్టాక్‌లు (అనగా వ్యవసాయ మరియు అటవీ అవశేషాలు, ఉదా. వరి & గోధుమ గడ్డి/మొక్కజొన్నలు & స్టోవర్/బగాస్సే, చెక్క బయోమాస్), ఆహారేతర పంటలు (అనగా గడ్డి, ఆల్గే) లేదా పారిశ్రామిక వ్యర్థాలు మరియు అవశేష ప్రవాహాల నుండి ఉత్పత్తి చేయబడినవి, తక్కువ $CO_2$ ఉద్గారాలు రెండవ తరం (2G) ఇథనాల్, డ్రాప్-ఇన్ ఇంధనాలు, ఆల్గే ఆధారిత 3G జీవ ఇంధనాలు, బయో-CNG, బయో-మిథనాల్, బయో-మిథనాల్, బయో-హైడ్రోజన్ నుండి ఉత్పన్నమైన డై మిథైల్ ఈథర్ (DME) మొదలగునవి అధునాతన జీవ ఇందానాలుగా ఉపయోగపడతాయి.

*డ్రాప్-ఇన్ ఇంధనాలు:* బయోమాస్, అగ్రి-అవశేషాలు, మున్సిపల్ ఘన వ్యర్థాలు (MSW), ప్లాస్టిక్ వ్యర్థాలు, పారిశ్రామిక వ్యర్థాలు మొదలైన వ్యర్థాల నుండి ఉత్పత్తి చేయబడిన ఏదైనా ద్రవ ఇంధనం. MS, HSD మరియు జెట్ ఇంధనం కోసం భారతీయ ప్రమాణాలకు అనుగుణంగా, స్వచ్ఛమైన లేదా మిశ్రమ రూపంలో, ఇంజిన్ సిస్టమ్‌లలో ఎటువంటి మార్పులు లేకుండా వాహనాలలో దాని తదుపరి వినియోగం కోసం మరియు ఇప్పటికే ఉన్న పెట్రోలియం పంపిణీ వ్యవస్థను ఉపయోగించుకోవచ్చు.

బయో-CNG: బయో-గ్యాస్ యొక్క శుద్ధి రూపం, దీని కూర్పు & శక్తి సామర్థ్యం శిలాజ ఆధారిత సహజ వాయువును పోలి ఉంటుంది మరియు వ్యవసాయ అవశేషాలు, జంతువుల పేడ, ఆహార వ్యర్థాలు, మునిసిపల్ సాలిడ్ వేస్ట్ (MSW) మరియు మురుగునీటి నుండి బయో సి. యన్.జి. (గ్యాస్) ఉత్పత్తి చేయబడుతుంది.

ప్రపంచ జీవ ఇంధన దినోత్సవాన్ని జరుపుకోవడానికి ప్రతి సంవత్సరం ఒక థీమ్ నిర్ణయించబడుతుంది. "కార్బన్ న్యూట్రల్ ప్రపంచం వైపు జీవ ఇంధనాలు" (Biofuels Towards a Carbon Neutral World) అనే థీమ్ 2022 సంవత్సరానికి నిర్ణయించబడింది. 2023 కు త్వరలో నిర్ణయించవలసి ఉన్నది.

*... రవి గొట్టేటి.*




# ఇంటరాక్టివ్ ఫ్లాట్ ఫానెల్స్ వినియోగం పై ఉపాధ్యాయులకు శిక్షణ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్య డిజిటల్ ఈకరణలో భాగంగా పాఠశాలలకు సరఫరా చేయబడ్డ ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ వినియోగంపై ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులందరకు రెండేసి రోజులు చొప్పున శిక్షణ ఇవ్వడం జరిగింది.



విశాఖపట్నం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరకు విశాఖపట్నం,



అనకాపల్లి జిల్లాలలో గల వివిధ ఇంజనీరింగ్ కళాశాలలో రెండేసి రోజులుకు ఒక్కొక్క బ్యాచ్ చొప్పున జూలై 3 నుండి 15 వరకు సంబంధిత ఇంజనీరింగ్ కళాశాలల అధ్యాపకులచే ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానల్ వినియోగంపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.



ఈ శిక్షణలో దాకమర్రి వద్ద గల రఘు ఇంజనీరింగ్ కళాశాల లో డైట్ అధ్యాపకుడు గొట్టేటి రవి కోర్సు కో-ఆర్డినేటర్ గా, ఐటీ విభాగం హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ శ్రీ వెంకటరెడ్డి కోర్సు ఇన్చార్జిగా మరియు నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో సొంట్యాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ జోగారావు కోర్స్ కో-ఆర్డినేటర్ గా ఇంజనీరింగ్ కళాశాల డీన్ షేక్ కోర్స్ ఇన్చార్జిగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. జూలై 3 న రఘు



ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా విద్యాశాఖ అధికారిని శ్రీమతి ఎల్. చంద్రకళ ప్రారంభిస్తు ఉపాధ్యాయులందరూ డిజిటల్ పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని విద్యార్థులను ప్రపంచ పౌరులుగా తీర్చి దిద్దాలని అన్నారు.

దేశంలోని ఏరాష్ట్రం లోనూ లేనటువంటి అధునాతన డిజిటల్ ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానల్స్ మన స్కూల్స్ లో ప్రభుత్వంచే సమకూర్చబడినాయని, వాటిని సద్వినియోగం చేయాలంటే వాటిని ఏ విధంగా వాడాలో, వాటిలో ఎటువంటి ఫీచర్స్ ఉంటాయో తెలుసుకొని, హాండ్స్ ఆన్ అనుభవం ఈ శిక్షణ లోనే సంపాదించాలన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. సి హెచ్. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే ప్రక్రియలో మేము భాగస్వాములవడం ఆనందం



కలిగిస్తుందని, ఉపాధ్యాయుల శిక్షణ అనంతరం జిల్లా నందలి స్కూల్స్ కు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులను పంపించి ఆన్ సైట్ సపోర్ట్ సౌకర్యం కల్పిస్తామన్నారు. విశాఖపట్నం జిల్లాలో 2,287 మంది ఉపాధ్యాయులకు గాను 2,111 ఉంది అనగా 92 శాతం మంది ఉపాధ్యాయులు శిక్షణ పొంది ఉన్నారు.



అల్లూరి సీతారామరాజు జిల్లా ఉపాధ్యాయుల కోసం విశాఖపట్నం నందిని నాలుగు ఇంజనీరింగ్ కళాశాలలో శిక్షణ జరిగినది దువ్వాడ నందలి విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లో శ్రీ గణేష్ కుమార్ శ్రీ ఎన్ వి ఎస్ మూర్తి లు కోర్సు కో-ఆర్డినేటర్లుగా విజ్ఞాన్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ బాలచంద్రుడు కోర్సు కోఆర్డినేటర్ గా శ్రీమతి జమీమా కోర్సు కోఆర్డినేటర్ గా



రఘు కాలేజ్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నందు రమేష్ పట్నాయక్ ఇన్చార్జిగా గిడిజాల నందలి సాయి గణపతి ఇంజనీరింగ్ కళాశాలలలో 3,327 మంది ఉపాధ్యాయులు శిక్షణ పొందారు. ఏ. ఎస్. ఆర్. జిల్లా నోడల్ అధికారి శివప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి పర్యవేక్షణతో శిక్షణ కార్యక్రమాలు జరిగాయి.



అనకాపల్లి జిల్లా ఉపాధ్యాయుల కోసం మాకవరపాలెం నందలి అవంతి ఇంజనీరింగ్ కళాశాలలోనూ అనకాపల్లి నందలి దాడి ఇంజనీరింగ్ కళాశాలలోనూ జిల్లా విద్యాశాఖ అధికారిని శ్రీమతి వెంకట లక్ష్మమ్మ గారి ఆధ్వర్యంలో జిల్లా నోడల్ అధికారి శ్రీలక్ష్మి ఏర్పట్లను పర్యవేక్షించారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు/ ఉపాధ్యాయురాలు ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానల్స్ ను ఆపరేట్ చేసి, తమ పాఠ్యాంశం యొక్క మాదిరి బోధనను చేసి శిక్షణ పొందారు. తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ప్రాథమిక తరగతులకు కేటాయించిన స్మార్ట్ టెలివిజన్ (అన్డ్రాయిడ్ టీవీ) లో వీడియోలను ప్లే చేసే విధానాలను నేర్చుకున్నారు.





## మూడో సెమిస్టర్ విద్యార్థుల టీచింగ్ ప్రాక్టీస్ తరగతులు

2021-23 బ్యాచ్ కు చెందిన మూడవ సెమిస్టర్ ఛాత్రోపాధ్యాయులకు జూన్ చివరి వారం నుండి జూలై 8 వ తేదీ వరకు ఇంగ్లీష్ మరియు పరిసరాల విజానం సబెకులలో టీచింగ్ పాకీస్



తరగతులు భీమునిపట్నం ఆనందపురం మండల వివిధ పాఠశాలల్లో నిర్వహించడ మైనది. ప్రతి ఛాత్రోపాధ్యాయుడు/ ఛాత్రోపాధ్యాయరాలు ఒక్కో సబ్జెక్టు నందు ఏడు పాఠాలు చొప్పున బోధించారు. వారి బోధనా తీరును డైట్ అధ్యాపకులతో పాటు ఆయా పాఠశాలల సంబంధిత సబ్జెక్టు టీచర్లు పరిశీలించారు అంతకు ముందుగానే విద్యార్థులు ఆయా పాఠాల పాఠ్య ప్రణాళికలను తయారు చేసుకుని సంబంధిత అధ్యాపకులచే ఆమోదింప చేసుకొని తగిన బోధనోప కరణములను తయారు చేసుకుని ఉన్నారు. ఛాత్రోపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశానికి అనుగుణంగా బోధనోప కరణాలతో పాటు డిజిటల్ ఉపకరణాలను వినియోగిస్తూ పరిసరాలతో కూడా విద్యార్థులు స్పందించేటట్టు బోధన చేశారు.







## పదవ తరగతి పునఃప్రవేశాలకై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన డైట్ అధ్యాపకులు

జోన్-1 రీజనల్ జాయింట్ డైరెక్టర్ శ్రీమతి జ్యోతి కుమారి గారి ఆదేశాల మేరకు విశాఖపట్నం జిల్లా నందలి వివిధ పాఠశాలలలో పదవ తరగతి అనుత్తీర్ణత పొందినవారిని వారి ఇంటివద్ద కలసి పదవ తరగతి పాస్ కావడానికి మరలా తర్ఫీదు పొందడానికి మరలా అదే పాఠశాలలో గాని లేక తనకు నచ్చిన పాఠశాలలో గాని చేరడానికి ఒప్పించడం జరిగింది.



## FLN పైకి రిసోర్సు పర్సన్ లకు రాష్ట్ర స్థాయి శిక్షణ

జూలై 7 నుండి 12 వరకు విజయవాడ నందలి హోటల్ మధువన్ గ్రాండ్ నందు మరియు హీల్ పారడైస్ పాఠశాల నందు డైట్ అధ్యాపకులకు,



ఎస్జీటీలకు, విమెన్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కు చెందిన సి.డి.పి.ఓ. లకు ఫండమెంటల్ లిటరసీ మరియు న్యూమరసి పై ఆరు రోజుల 'కీ రిసోర్సు పర్సన్ల' శిక్షణా కార్యక్రమం నిర్వహించ బడింది. భీమునిపట్నం డైట్ నుండి గొట్టేటి రవి, పేట హరిణి, ఎం. మహాలక్ష్మి తో పాటు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నుండి ఆరుగురు సెకండరీ గ్రేడ్ టీచర్లు అనగా అనకాపల్లి జిల్లా నుండి ఆర్.ఎన్. ప్రసాద్, నాగజ్యోతిలు విశాఖపట్నం జిల్లా నుండి సన్యాసి నాయుడు, రాఘవేంద్రలు, సిడిపిఓలు శ్రీమతి అచ్యుత, ప్రసన్న విశ్వనాధ, విజయ కుమారి, తదితరులు పాల్గొన్నారు.



జూలై 7న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీమతి జి. జయలక్ష్మి ఐ.ఏ.ఎస్. గారు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.



ఆమె మాట్లాడుతూ కీ రిసోర్స్ పర్సన్ లైన మీరందరూ ఈ కార్యక్రమం క్రింద స్థాయి వరకు వెళ్లడానికి ముఖ్య పాత్ర పోషించ వలసి ఉందని, ఇక్కడ నేర్చుకున్న విషయా లన్నీ మీరు కూలంకషంగా అర్థం చేసుకొని ట్రైనర్గా మీ తర్వాత స్థాయిలో నేర్చుకునే శిక్షణలో క్వాలిటీ తగ్గకుండా అందించాలని



అన్నారు. మీరు నేర్చుకునే అంశాలలో నాణ్యత కలిగి ఉండాలన్నారు. మీరు తిరిగి చెప్పేటప్పుడు ఏ ఏ కొత్త అంశాలు చేర్చాలో, అవన్నీ ముందుగానే రిసోర్స్ పర్సన్ గా నోట్ చేసుకొని తగిన విధంగా బోధించాలన్నారు. మీ దగ్గర నేర్చుకునే శిక్షకుల ఫీడ్ బ్యాక్ ను తీసుకొని దాని ప్రకారం మీరు చెప్పేది సవరించుకోవాలని

ఆమె అన్నారు. అటు తర్వాత స్థాయిలో చిన్న పిల్లలకు బోధించవలసి ఉన్నది కాబట్టి, పిల్లల స్థాయికి అనుగుణంగా టీచర్లు, కార్యకర్తలు బోధించే విధంగా, మలిచే బాధ్యత మీపై ఉందని తెలిపారు.



SCERT డైరెక్టర్ డాక్టర్ ప్రతాపరెడ్డి గారు మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలు వివరిస్తూ, ప్రీ ప్రైమరీ విద్య కోసం స్త్రీ శిశు అభివృద్ధి సంక్షేమ శాఖతో విద్యాశాఖ కలిసి పని చేయడు శుభ పరిణామమని, ఇది పసిపిల్లలకు మరింత ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు.



చిన్నారులతో పాఠశాల స్థాయిలో, అంగన్వాడి స్థాయిలో పనిచేసే కార్యకర్తలకు, టీచర్లకు ఈ శిక్షణ కార్యక్రమాల ఫలాలు పూర్తిస్థాయిలో అందేటట్లు కృషి చేయాలని కోరారు. 26 జిల్లాల నుండి విచ్చేసిన అధ్యాపకులు, ఉపాధ్యాయులు, చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు అధికారులు అందరినీ మూడు గ్రూపులుగా విభజించి, సుశిక్షితులైన ప్రథం సంస్థ కు చెందిన ట్రైనర్స్, ఫెసిలిటేటర్లగా



వ్యవహరించి పసిపిల్లలను అర్థం చేసుకోవడం, పిల్లల సంపూర్ణమైన అభివృద్ధి, కమ్యూనిటి పాత్ర, బోధనోప కరణాల వినియోగం, మదింపు పద్ధతులు, పిల్లలతో ఆట పాటలు మరియు కృత్యాలు మొదలగు అంశాలతో శిక్షణను సృజనాత్మ కంగా నిర్వహించారు.



జూలై 12 న ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్త్రీ అభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీమతి యమ్. విజయ సునీత ఐ.ఏ.ఎస్. గారు



మాట్లాడుతూ సృష్టిలో ప్రతి తల్లికి తన బిడ్డే గొప్పవాడని నమ్ముతుందని, అలానే అభివృద్ధి చెందాలని కోరుకుంటుందని, ఆమె అంచనాలు, ఆశయాలకు పిల్లలు చేరుకోనే విధంగా వారికి తగు సామర్థ్యాల కు పాఠశాల స్థాయి లోనే తగు పునాది వేయాలని అన్నారు. అజీం ప్రేమ్జీ ఫౌండేషన్ కు చెందిన ప్రథం సంస్థకు చెందిన ట్రైనర్స్ సుజాత, లలిత, రాజేంద్ర, రాజశేఖర్, రాఘవ తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి ఫెసిలిటేటర్లు గా వ్యవహరించారు.



## విశాఖ జిల్లా కలెక్టర్ పాఠశాల సందర్శన



విశాఖపట్నం జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ డాక్టర్ ఏ. మల్లికార్జున గారు జూలై 21 న శివాజీ పాలెం నందలి జీ.వీ.ఎం.సీ. ప్రాథమిక పాఠశాలను సందర్శించారు విద్యార్థులకు సెమిస్టర్ 2 పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడంతో పాటు విద్యార్థుల అక్కడ మీకు స్థాయిలను పరిశీలించారు. విద్యార్థులు వర్క్ బుక్స్ రాసిన తీరును చూశారు. పిల్లలతో కాసేపు ముచ్చటించారు. పాఠశాలలో అమలు జరుగుతున్న టోఫెల్ టీచింగ్ పిల్లల ప్రాక్టీస్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు.

ఆయనతో పాటు జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీమతి ఎల్. చంద్రకళ సమగ్ర శిక్ష ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీ బి. శ్రీనివాసరావు మండల విద్యాశాఖ అధికారులు శ్రీ రామారావు, శ్రీమతి బాలామణి ఉన్నారు.




జూలై 13 నుండి 15 వరకు విశాఖపట్నం జిల్లా నందలి 50 ఉన్నత పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులకు మరియు ఒక్కో చురుకైన ఉపాధ్యాయులకు మొత్తం 100 మందికి కృత్యాధార జీవన నైపుణ్యాల పై మూడు రోజుల శిక్షణను నిర్వహించడమైనది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ డైట్ ప్రిన్సిపాల్ శ్రీ ఎల్. సుధాకర్ గారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి ఉండే జీవన నైపుణ్యాలును తాము అభివృద్ధి పరచుకొని తదుపరి తరంలో కూడా అధునాతన జీవన నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి కృషి చేయాలని, అదేవిధంగా పాఠశాల



స్థాయిలో విద్యార్థులు సరియైన జీవన నైపుణ్యాలను అలవర్చుకొని భవిష్య జీవితంలో విజయం సాధించగలిగేలా ఉండాలని, అందుకోరకు ఉపాధ్యాయులు కృషిచేయాలని అన్నారు. శిక్షణా పరిశీలకులుగా హాజరైన ఎస్ సి ఆర్ టి అధ్యాపకురాలు, జనాభా విద్య కార్యక్రమం విభాగ అధిపతి డాక్టర్ హేమారాణి గారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాలలోనూ చదువుతున్న విద్యార్థులు ప్రపంచ పౌరులుగా ఎదుగుటకు కావలసిన జీవన నైపుణ్యాలు పాఠశాల స్థాయిలోనే అలవర్చుకోవాలని వీటి కొరకు మూడు సంవత్సరాల కార్యాచరణను మ్యాజిక్ బస్సు స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఏర్పరచడం జరిగిందని, దాని ప్రకారం ఉపాధ్యాయులు విద్యా ప్రతి సంవత్సరంలో 28 కృత్యాలు నిర్వహించవలసి ఉందని అన్నారు.



మూడు రోజులపాటు రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించిన డైట్ అధ్యాపకులు శ్రీమతి జె. మాధవి, శ్రీమతి పి. హరిణి, శ్రీ జి. రవి, వ్యాయామం ఉపాధ్యాయులు శ్రీమతి యామిని పద్మప్రియ, శ్రీ వెంకటరావులు వంద మంది ఉపాధ్యాయులను రెండు గ్రూపులుగా విభజించి వివిధ కృత్యాలు నిర్వహిస్తూ, విద్యార్థుల స్థాయి ప్రకారం నిర్వహించవలసిన అంశాలను ప్రాక్టికల్ గా వివరించారు.



ప్రతి కృత్యంలో ఉండే నైపుణ్యాల ఎలిమెంట్స్ ను కృత్యాలకు ముందు, తరువాత చేయవలసిన కార్యక్రమాలను ఉపాధ్యాయులతో చేయించారు. విద్యార్థులు తమకు తెలియకుండానే కృత్యాల ద్వారా నైపుణ్యాలను అలవర్చుకో తీరును చేసి చూపించారు.



మూడవ రోజు ముగింపు కార్యక్రమానికి హాజరైన జోన్-1 రీజనల్ జాయింట్ డైరెక్టర్ శ్రీమతి ఎం. జ్యోతి కుమారి గారు మాట్లాడు తూ వ్యాయామ ఉపాధ్యాయుల కు వారితో వచ్చిన చురుకైన ఉపాధ్యాయుల కు అనేక నైపుణ్యాలలో అపార అనుభవం ఉందని, దానిని ఈ మూడు రోజుల శిక్షణ అంశాలను జోడించి విద్యార్థులను, నేటి సమాజానికి దీటుగా జీవించే నైపుణ్యాలను



కలిగించాలని అన్నారు. సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీ బి. శ్రీనివాసరావు గారు,రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ హేమారాణి గారు, మేజిక్ బస్ విశాఖ కో-ఆర్డినేటర్ శ్రీ దినేష్ కుమార్, విశాఖపట్నం జిల్లా గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. రెండవ విడత శిక్షణ

అనకాపల్లి జిల్లా వ్యాయామ మరియు చురు న ఉపాధ్యాయులకు కసింకోట నందలి సెయింట్ జాన్స్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడమైనది.



ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) వైస్ ప్రిన్సిపాల్ గొట్టేటి రవి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులు జీవన నైపుణ్యాలు అలవర్చుకొని విజయం సాధించాలనే ఉద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, మేజిక్ బస్సు సంస్థతో ఒప్పందం కుదుర్చుకొని రానున్న మూడు సంవత్సరాల లో ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు అధునాతన జీవన నైపుణ్యాలు సాధించే విధంగా చేయడానికి నాంది



పలికామని అన్నారు. ఆయన మాట్లడుతూ ప్రతీ పాఠశాలలో ఒక విద్యా సంవత్సరంలో 28 కృత్యాలను విద్యార్దులు ఆలోచనా విధానం, సామాజిక సహకారం, సమస్యా సాధన, స్వయం క్రమశిక్షణ అభివృద్ధి చెందే విధంగా నిర్వహించాలన్నారు. సెయింట్ జాన్స్ పాఠశాల ప్రిన్సిపాల్ రూప మాట్లాడుతూ విద్యార్దులలో జీవన నైపుణ్యాలను ప్రేరేపించగలవారు ఉపాధ్యాయులేనని, మరీ ముఖ్యంగా వ్యాయామ ఉపాధ్యాయుల పట్ల పిల్లలు ఆకర్షితులవుతారని, అందుచేత వారిలో మంచి లక్షణాలు ఆటల ద్వారా అందించవచ్చని ఆ బాధ్యత నెరవేర్చి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. వీరు



మరలా పాఠశాల స్థాయిలో మ్యాజిక్ బస్సు వాలంటీర్ల సహకారంతో అమలు చేయవలసి ఉంటుందని, విద్యార్థులు ఒక సంవత్సరంలో సాధించవలసిన నైపుణ్యాలను వారి ప్రగతిని మ్యాజిక్ బస్సు అకాడమీ ఆప్ ద్వారా పర్యవేక్షణ చేయడం జరుగుతుందని మాజిక్ బస్ అనకాపల్లి జిల్లా కోఆర్డినేటర్ అశోక్ కుమార్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు జె. మాధవి, అబ్దుల్ రహమాన్, సుశీల, వెంకటరావు, మాజిక్ బస్ అనకాపల్లి కోఆర్డినేటర్ అశోక్ కుమార్, విశాఖ కోఆర్డినేటర్ దినేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం బుధవారం వరకు వంద మంది ఉపాధ్యాయులతో



జరిగింది. డైట్ అధ్యాపకురాలు శ్రీమతి జె. మాధవి శిక్షణార్ధులకు జ్ఞానాత్మక, సామాజిక, భావోద్వేగ రంగాలలో గల 11 జీవన నైపుణ్యాలను గురించి సోదాహరణంగా మూడు రోజులలో వివరించారు. తరగతి గదిలో నేర్చుకున్న నైపున్యాల పై మైదానంలో రిసోర్సు పర్సన్లు అబ్దుల్ రహమాన్, ఎస్. సుశీల, వెంకటరావులు ఆట పాటలతో కృత్యాలు చేయించారు. ఉపాధ్యాయులందరూ అధికమైన ఉత్సాహ, ఆనందాలతో అన్ని కృత్యాలలో చురుకుగా పాల్గొన్నారు. రెండవ రోజు మంగళవారం అనకాపల్లి జిల్లా విద్య శాఖాదికారిణి శ్రీమతి వెంకట లక్ష్మమ్మ శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు.

విద్యార్థుల శారీరక ఆరోగ్యం మానసిక వికాసానికి విద్యాభివృద్ధికి దోహదం చేస్తుందని జీవన నైపుణ్యాలు పిల్లల భవిష్యత్తును ఆనందమయం చేస్తుందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా శిక్షణ జరుగుతున్న తీరును నిర్వహిస్తున్న వివిధ రకాల కృత్యాలను ఆమె పరిశీలించారు.



శిక్షణ ఫలితాలన్నీ పాఠశాల విద్యార్థుల్లో కనిపించేటట్లు చేయాలని ఉపాధ్యాయు లను కోరారు. శిక్షణ కోర్సు సహాయ కోఆర్డినేటర్ జిల్లా విద్యా శిక్షణ సంస్థ వైస్ ప్రిన్సిపాల్ గొట్టేటి రవి జీవన నైపుణ్యాల శిక్షణలోని ముఖ్యాంశాలను ఆటలు కృత్యాలు ద్వారా విద్యార్థులకు అలవరచవలసిన నైపుణ్యాల విధానాలను ఆమెకు వివరించారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శిక్షణ పరిశోధనా సంస్థ అధ్యాపకురాలు జనాభా విద్య విభాగాధిపతి హేమ రాణి ఉపాధ్యాయులతో మాట్లాడుతూ మేజిక్ బస్సు తో కలిసి విద్యా శాఖ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తద్వారా ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితాలలో విజయోత్సవాన్ని ఇవ్వాలని అన్నారు.

మూడవ రోజు ముగింపు కార్యక్రమంలో డైట్ ప్రిన్సిపాల్ శ్రీ ఎల్. సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ తాను చిన్న వయసు నుండి వివిధ రకాల నైపుణ్యాలు సాధించడంతో

అనేక సందర్భాలలో జీవితంలో విజయం సాధించామని ఎటువంటి అవాంతరానైన ఎదుర్కోగలిగే శక్తి కలిగిందని అన్నారు.



ఉపాధ్యాయులు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు ఈ అంశాలన్నీ కూడా పరిగణించుకుని తమ తమ పాఠశాలలలో విద్యార్థులలో 11 జీవన నైపుణ్యాలు విద్యార్థులు సాధించే దిశగా కృషి చేయాలని కోరారు. అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రవిబాబు మాట్లాడుతూ జీవన నైపుణ్యాలు అనేవి ప్రతి మానవుడిని మంచి త్రోవలోకి తీసుకువెళ్తాయని వీటిని ఉపాధ్యాయుల కంటే గొప్పగా ఎవరూ నేర్పించలేరని తగిన సన్నివేశాలు అవకాశాలు ఉపాధ్యాయులు మాత్రమే పిల్లలకు కల్పించగలరని కాబట్టి ఉపాధ్యాయులు తమ తమ పాఠశాల విద్యార్థులను ఉన్నతవంతులుగా తీర్చిదిద్దాలని కోరారు.



డైట్ అధ్యాపకురాలు జె. మాధవి, దీక్ష కోఆర్డినేటర్ గొట్టేటి రవి మాట్లాడుతూ మూడు రోజులపాటు నేర్చుకున్న జీవన నైపుణ్యాలు పాఠశాల స్థాయిలో అమలు జరిపి, విద్యార్థులలో వాటిని సాధించిన నాడే సార్ధకత చేకూరుతుందని, వాటిని పిల్లలకు నేర్పించిన ఉపాధ్యాయుడు శాశ్వతంగా నిలిచిపోతాడని అన్నారు.



మూడు రోజులలో తాము నేర్చుకున్న విషయాలు తమ ఫీడ్బ్యాక్ ద్వారా ఉపాధ్యాయులు తెలియజేశారు. అనంతరం ప్రిన్సిపాల్ శిక్షణార్థులకు పార్టిసిపేటరి సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో డైట్ అధ్యాపకురాలు జె మాధవి రిసోర్స్ పర్సన్లు అబ్దుల్ రెహమాన్, సుశీల, వెంకటరావు, మ్యాజిక్ బస్సు జిల్లా కోఆర్డినేటర్ అశోక్ కుమార్ రాజు ప్రధానోపాధ్యాయుడు శేఖర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పద్యాలు, కవితలు.

## నా తొలి అడుగు..

మార్పుకోసం సమ సమాజ హితము కోసం నా తొలి అడుగు...
మంచి కోసం మానవత్వం కోసం నా తొలి అడుగు...
మనిషిని మనిషిలా చూసి మనుషులు ఉండే సమాజం వైపు నా తొలి అడుగు...
మనిషిని మనిషిలా నిస్వార్థమైన జీవితపు ప్రయాణం వైపు నా తొలి అడుగు..
మనిషిలోని మృగతత్వానికి చరమగీతం పాడే వైపు నా తొలి అడుగు....
నా అంతర్యపు మదిలో దాగిన మేటి ఆలోచనల వైపు నా తొలిఅడుగు...
నవ సమాజ మార్పుకు శ్రీకారం చుట్టే పోరాటం వైపు నాతొలి అడుగు...
సమాజ చైతన్య దీపికల వెలుగును నింపడం వైపు నా తొలి అడుగు...
బడుగు బలహీన వర్గాలఉన్నతశిఖరంవైపు నాతొలి అడుగు..
శిధిలమవుతున్న మానవత్వానికి పునర్జన్మ నిచ్చేదిశవైపు నాతొలిఅడుగు...
అంధకారమైన జీవితాలకు వెలుగు నింపే దిశ నిర్దేశ వైపునా తొలి అడుగు..
కుల,మత అసమానతలు అంతం చేసే అక్షరపు ఆయుధం వైపు నాతొలి అడుగు..
పడిలేచే కెరటం, కడలిని వీడని కెరటం నాకు ఆదర్శం
నిజాన్ని రగిలించే శ్రీ శ్రీ, జాషువా నిప్పురవ్వలు నాకు బలం
అజ్ఞానపు తెరలను చీల్చి చెండాడే అంబేద్కర్ నాకు మార్గం
నా అక్షర సేద్యంలో మొలకెత్తే నా అక్షర విత్తనాలే నా ఆయుధం.

**..... డా.. జె. అమృత రావు.**
**జిల్లా పరిషత్ ఉన్నత పాథశాల, ఏ.కోడూరు,**
**కే.కోటపాడు మండలం, అనకాపల్లి జిల్లా.**

## అందమైన జాబిలి... భీమిలి..

అందమైన నిశీధిరేయి జాబిలి..భీమిలి
కడలి తరంగాల హోరులో ప్రభాత భానుని ఉషోదయం..
సాయంసంధ్య వేళ గగనసీమ పై రవివర్మ గీయని అరుణ కాంతుల చిత్రోదయం..
పాశ్చాత్యుల పాలనకు ప్రతీకులు డచ్ వారి సమాధులు..
ప్రకృతి మాత నుదిటిన సాగరుడు దిద్దిన తిలకం ఎర్రదిబ్బలు..
బకాసురుని సంహరించి ఏకచక్రాపురం ఏతించిన భీమసేనుని అడుగులు..
పావురాల కొండ పై అహింసను బోధించిన బుద్ధభగవానుని జాడలు..
గిరి పైన ప్రహ్లాదుని దైవము.. గిరి క్రింద ఆహ్లాదకర జీసస్ స్తోత్రము..
సర్వమతాలకు నిలయము.. ప్రకృతి నిర్మించిన దేవాలయము..
ఇదే ఇదే భీమిలి.. విశాఖ సిగలో విధాత పూయించిన హరివిల్లి..

**.... శ్రీ బి. సూర్యనారాయణ (SGT),**
**జి.వి.యమ్.సి. ప్రాధమిక పాథశాల, సంగివలస,**
**భీమునిపట్నం, విశాఖ జిల్లా.**

## డైట్ మాస పత్రిక వార్షికోత్సవం సందర్భంగా చిన సూరి గారి విరచిత కవిత

పత్రికలే సంఘమునకు
జ్ఞాన వెలుగు దీపికలు
పత్రికలే సమాజాన
సమాచార మాలికలు
పత్రికలే మానవాళి
మది వికాస కానుకలు
పత్రికలే అజ్ఞానపు
రోగమునకు మూలికలు

విద్యార్థులు చదివితే
విజ్ఞానపు వెలుగులు
యువకులెల్ల పఠియిస్తే
